
ఆత్మదీపాలు
శ్రీశార్వరి

# ఆత్మదీపాలు

***Queries, Questions & Solutions***

## *"A Yogi & Friends"*

శ్రీశార్వరి

ప్రచురణ

**మాస్టర్ యోగాశ్రమం**

# ATHMA DEEPAALU


Editor : Dr. Vaasili Vasanta Kumar

First Edition : May 2013

Price : **Rs.100/-**

For Business
**MASTER YOGASHRAM**
Plot 89, Krishna Enclave, M.D. Farm Road,
Tirumalagiri, SECUNDERABAD - 500 015.
Phone : (040) 2779 0094

Title Design by
**ANUJAY VOOTLA**

Production :
**YOGALAYA**
Cell : 9393933946
www.yogaalaya.org

## "ఆత్మదీపోభవ"

# ?

# ప్రశ్న



**శ్రీశార్వరి**

బుద్ధుడు మూడు అంశాల ప్రశ్నలకు మౌనం వహించేవాడట. వాటి గురించి ఆలోచించి, మనస్సును వ్యాకుల పరచడం అనవసరం. అవి :

1. సృష్టి ఎందుకు, ఎప్పుడు, ఎలా ఏర్పడ్డది?
2. మనిషి కష్టాలకు పూర్వజన్మకర్మలు కారణమా?
3. జ్ఞానోదయం ఎట్లా కలుగుతుంది?

బుద్ధునికే అలవికాని ప్రశ్నలు మన యోగమిత్రులు అడగగలరు ...

బహుశా మనవారు సులభంగా జవాబులు చెప్పగలరేమో అనిపిస్తుంది?

నేనంటే ఎవరు? ఏమిటి? దేవుడున్నాడా? ఎక్కడున్నాడు? ఉంటే కనిపించడేం? మనిషికి భగవంతునితో ఏం పని? ఇలాటి ప్రశ్నలు అర్థం లేనివి అనిపించినా మెదడుకు సమాధానం అందని చిక్కు ప్రశ్నలు అవి.

ప్రశ్న పూర్వాపరాలేమిటో విచారించి ప్రశ్నలతో తలపడదాం!

**అసలు ప్రశ్న ఎందుకు? ఎందుకు ప్రశ్నించాలి?** అన్నది నా ప్రశ్న?

ప్రశ్నించడం మాత్రమే మనసుకు తెలిసిన విద్య. అది మేధకు. అలవడిన గుణం మన జీవితం చుట్టూ అలముకున్న అజ్ఞానాన్ని తొలగించగల శక్తి పేరు 'ప్రశ్న'. ప్రశ్నించడం వివేకం ... ప్రశ్నించడం మనిషి జన్మహక్కు. నిజానికి ప్రశ్నకు రూపం ఉండదు. ఆలోచనే ప్రశ్నకు ఆధారం! ఆలోచనలు కలిగించగల సత్తా ప్రశ్నలకుంది. ప్రశ్నలు మనిషిని పాతాళంలోకి అణగదొక్కగలవు. ఆకాశంలోకి తీసుకుపోయి మహోజ్ఞానిని చేయగలవు. ఆ రెండు శక్తులు ప్రశ్నలకున్నాయి. ప్రశ్నించడం చేతకానివాడు దద్దమ్మ, ప్రశ్నించలేనివాడు వాజమ్మ.

ఉన్నచోటు నుండి కదలలేని, పెరగడం ఇష్టంలేనివాడు ప్రశ్నించడు.

మార్పు సహించలేనివాడు ప్రశ్నించ సాహసించడు.

ప్రశ్నను ధరించడం, భరించడం కష్టం.

ప్రశ్న వెంట జవాబు ఉండి తీరుతుంది. ప్రశ్నల, జవాబుల వెంటబడి జీవితం పరుగులు తీస్తుంది. చిత్రంగా ఉంది గదూ!

జీవితమే జవాబు తెలియని ప్రశ్న!

ప్రశ్నించడం వల్ల మనిషిలో విజ్ఞత పెరుగుతుంది. వివేకం విస్తరిస్తుంది. చైతన్యం ఉరకలు వేస్తుంది. వివేకానికి, విజ్ఞతకు హద్దులు లేనట్లే జ్ఞానానికి ఎల్లలుండవు. విజ్ఞత విస్తరించి చివరకు జ్ఞానంగా మారుతుంది.

మనస్సు అనే టెలిస్కోప్ సాయంతో కాలాన్ని చీల్చుకుని గతంలోకి చూడగలం. కొన్ని కాంతి సంవత్సరాలు వెనక్కి పయనించగలం. రెండు కళ్లతో చూడగల వాస్తవిక ప్రపంచం వేరు. ఆత్మనయనంతో చూడగల వాస్తవ ప్రపంచం వేరు. ఆత్మ సునయనంతో చూడగల కాలాతీత ప్రపంచం వేరు. మనసు సరిహద్దులు దాటితే అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఆత్మ అందిస్తుంది.

చాలామంది తమకు ఇంతో అంతో తెలిసిన విషయాలు, ఎప్పుడో గతించి పోయి ఇప్పుడు పనికిరాని విషయాలు మాత్రమే ప్రశ్నిస్తారు. నిజానికి మనసుపెడితే భవిష్యత్తులో పనికొచ్చే విషయాలను ప్రశ్నించవచ్చు. దానివల్ల పృచ్ఛకునికి మేలు కలుగుతుంది అతని ఉజ్జ్వలభవిష్యత్తుకు మార్గం ఏర్పడుతుంది.

తెలియని భవిష్యత్తు గురించి ఎట్లా ప్రశ్నించడం? అంటే – మనకు భవిష్యత్తుపై ఆశ ఉంటుంది. ప్లానింగ్ ఉండదు. ప్లానింగ్‌ను స్కెచ్ వేస్తాం. అవి కలలు కాదు, కలవరింతలు కాదు. Visions. Futureలో జరిగేది జరుగుతుందని నిమ్మకు నీరెత్తినట్లు ఉండిపోము. పది సంవత్సరాల తర్వాత మనం ఎలా ఉంటాం? సమాజం ఎలా ఉంటుంది? రంగుల సినిమా చూచిన అనుభూతి కలుగుతుంది. That is Future Vision.

మనలో పుట్టే ప్రశ్నల్ని బట్టి మన భవిష్యత్తు, ప్రగతి తెలుస్తుంది. మన దృక్పథం పురోగమనమా, తిరోగమనమా తెలుస్తుంది. ఒక వైఫల్యం ఎదురైంది అనుకుందాం. వైఫల్యం అపజయం కాదు. జీవితాంతం ఆ వైఫల్యంతో క్రుంగి పోము. వైఫల్యానికి కారణాలు వెతికి, వాటిని తొలగించి విజయానికి ప్రయత్నిస్తాం. ప్లానింగును బట్టి ఆలోచన మారుతుంది. మనసు గతంలో కూరుకుపోతే కొత్త ఆలోచనలు రానేరావు. గతం అంటే సమాధి. సమాధి గోడలు చీల్చుకుని ఆలోచనల వెలుగులు బయటపడవు.

వైఫల్యానికి కారణం మన నిర్వహణ లోపం. నేనేనా ఈ పని చేసింది అనిపిస్తే అంతకంటే బెటర్‌గా చేయడానికి మనస్సు ప్రోత్సహిస్తుంది గదా.

ప్రశ్నించుకోవడం వల్ల bettermentకి అవకాశం ఏర్పడుతుంది. ఇంకెంత బాగా చేయవచ్చునో మనకే తెలుస్తుంది. అది ప్రశ్న మహత్తు. అంటే ఏమిటి? మన మనసును మనమే నిగ్గదీసి ప్రశ్నిస్తున్నామన్నమాట. మనసును ప్రశ్నిస్తే, హృదయం వెంటనే సమాధానం చెబుతుంది. కనీసం ఉపాయం సూచిస్తుంది. హృదయం. దానిని హృదయస్పందన అనవచ్చు లేక వివేకం అనవచ్చు.

మనకు తెలియదుగాని, మహామహా శాస్త్రజ్ఞులు అందరూ అపజయాలు, వైఫల్యాలు చవిచూచినవారే. మహర్షులూ ఆపసోపాలు పడ్డవారే. ఏదీ, ఎవరికీ సులభంగా సాధ్యపడదు. మనసును నమ్ముకున్న మనిషి డీలాపడక తప్పదు. అపజయంతో ఎవరి జీవితం సమాప్తం కాదు. ప్రశ్నిస్తే, జవాబు లభిస్తుంది. విజయానికి మార్గం కనిపిస్తుంది. నిజాయితీగా వ్యవహరించే వారికి అపజయం లెక్కలోకి రాదు. వారిదృష్టి భవిష్యత్తుపైన, విజయంపైన ఉంటుంది.

★ ★ ★

చాలామంది తాము మాత్రమే పీకల్లోతు కష్టాల్లో ఉన్నామని దిగులుపడు తుంటారు. ఇతరుల కష్టాలు పట్టించుకోరు. నిజానికి మనిషి కష్టాలు సముద్రంలో చిరుకెరటం. కెరటం తిరిగి సముద్రంలో కరిగిపోతుంది. మనిషి కష్టాలూ జీవితంలో కలిసిపోతాయి. చిత్రం! ఎవరూ ఆనందం గురించి ఆలోచించరు. కష్టాలు, విషాదాల గురించే ఆలోచిస్తారు. అది నెగెటివ్ థింకింగ్ లక్షణం. మనసు మన కంట్రోల్‌లో ఉండదన్నది ఎంత నిజమో, ఆలోచనల్ని మనం దారిమళ్లించగల మన్నది అంతే నిజం. Negative ఆలోచలను మాని, positiveగా ఆలోచించడం కష్టం కాదు! హృదయం మనం చెప్పినట్లు వింటుంది. హృదయ హెచ్చరికలు మనస్సు పట్టించుకోదు. కష్టాలకు, బాధలకే కాదు, అసంతృప్తికీ కారణం మనస్సే. హృదయంతో సంతోషాన్ని స్వాగతిస్తే, మనస్సు అడ్డుపడదు. కనుక positiveగా ఆలోచించడం, సంతోషంగా జీవించడం మన పరిధిలో ఉంటుంది.

నాకే ఎందుకీ కష్టాలు అనుకోవడంలో నెగెటివిటీ ఉంది. అందరికీ కష్టాలు సహజం అనుకోవడంలో positiveness ఉంది. నెగెటివ్‌గా ఆలోచించినంత కాలం జీవితంలో కష్టనష్టాలు తప్పవు. మనసు ఎప్పుడూ నెగెటివ్ జాగాల్లోకి పరుగులు తీస్తుంది. విచారాలను వెదుకుతుంది. పాజిటివ్‌గా ఆలోచించడం మన చేతుల్లోపని. అక్కడే వివేకం ఉపయోగించాలి.

సంతోషంగా జీవించడానికి ఏం చేయాలి? నా జీవితం నాది. నా సంతోషం నాది. అదే సంకల్పం. అదే సూత్రం. నా వంతుగా నేనేం చేయాలి? ఎంతవరకు చేస్తున్నాను? ప్రశ్నించుకోవాలి ఎందుకు ఆనందంగా బ్రతకలేకపోతున్నాను? సంతోషంగా బ్రతకడమే ఆనంద నిలయం. సంతోషం వేరు, ఆనందం వేరు కావు.

తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు, సంతోషం విరబూస్తే ఆనందం గూబాళిస్తుంది. సంతోషం కలిగించే పనులు చేయాలి, ఏడుపు మొహంతో, జిడ్డోడుతూ మటమటలాడితే, సీరియస్‌గా బ్రతుకుసాగిస్తే సంతోషం అడ్రసు దొరకదు.

ఇక్కడే అసలు కిటుకు ఉంది! అసలు సిసలు అవరోధం, స్వార్థం, నాకోసం కాక, ఇతరుల సంతృప్తి కోసం, ఇతరుల ఆనందం కోసం ఏం చేస్తున్నాను? ఎంత చేస్తున్నాను? అని ప్రతి ఒక్కరు ఆలోచించాలి. ఆ ఆలోచనవస్తే బండి బాటన పడ్డట్లే. రవంత సంతోషాన్ని ఇతరులకు దోసిలిలో అందిస్తాం. గోరంత స్వార్థం తగ్గినా సమాజానికి కొండంత సాయం చేసినట్లే. నిస్వార్థం విశ్వరూపం ప్రదర్శిస్తుంది. అది ఎలా? అంటే స్వార్థపు ఆలోచనలతో నీరసం వస్తుంది. పరసేవా కార్యక్రమాలలో ఆనందం లభిస్తుంది. Negative thoughts పోయి Positive outlook ఏర్పడుతుంది.

## సంతోషం :

సంతోషంగా జీవించలేకపోవడానికి మరొక ముఖ్యకారణం కోపం. కోపం మనిషికి శాపం. చీటికి మాటికి చిరాకు. అయిన దానికి, కానిదానికి కోపం తగ్గించుకుంటే, మనసుకు వేదన ఉండదు. చెత్త చెత్త ఆలోచనలు రావు. నెగెటివిటీ క్రమంగా తగ్గుతుంది. అంటే positive outlook ఏర్పడుతుంది. ఇతరులకు విసుగు కలిగించే పనులు మానడం సులభం. ఇతరుల మనసులు బాధపెట్టేట్టు మాట్లాడకపోవడం కష్టం కాదు. అది మనకే మంచిది. ఎదుటివారికి అవసరం లేని విషయాలు చెప్పి, బోర్‌కొట్టడం ఆపేస్తే ఇద్దరికీ బోలెడంత హాయి, మనశ్శాంతి, ప్రశాంతి. మనసెరిగి మాట్లాడడం, ప్రవర్తించడం మన చేతుల్లోని పనులే. అవే ఆనందానికి హేతువులు.

చేసే ప్రతి పనికి ఏమిటి ప్రయోజనం, చెప్పే ప్రతి మాటకు ఏం ఉపయోగం అని చూస్తే, నియంత్రిస్తే, మాటలు కోటలు దాటవు. చేతలు చేతులు దాటవు. మనసు సంతోషంగా ఉంటే చేసే ప్రతి పని, చెప్పే ప్రతి మాట ఆనందం కలిగిస్తుంది. ఎక్కడికక్కడ మనం cross roads junction లో నిలబడి డైరక్షన్ వెతుక్కోవచ్చు. సరైన మార్గంలోకి మళ్లవచ్చు. ఎప్పుడూ నిర్ణయం మనదే. సంతోషంగా జీవించడం మన చేతుల్లో ఉంది. మన మాటల్లో, మన ప్రవర్తనలోనే ఆనంద జీవన సూత్రాలుంటాయి.

## తాత్విక ప్రశ్న

తాత్వికంగా ప్రశ్నించడం కష్టంకాదు. గొప్పకాదు. పెద్దగా మేధ అవసరం లేనిది తాత్విక ప్రశ్న. అడ్డదిడ్డంగా, అయోమయంలో వేలు పెట్టడం తాత్వికత. తాత్వికత అంటే 'గిజిగాడిగూడు'. తాత్విక ప్రశ్నలు వేల, లక్షల సంవత్సరాలుగా సృష్టి ఆరంభం

నుండి బుర్ర ఉన్నదనుకున్న ప్రతి మేధావి అడుగుతూనే ఉన్నాడు. ఎవరికీ జవాబులు లభించినట్లు లేదు. ఆ ప్రశ్నలన్నీ ఇంకా సజీవంగానే ఉండిపోయాయి. అంటే మనిషి ఇచ్ఛా, సంకల్పాలలో లొసుగులున్నట్లే. స్వేచ్ఛ, స్థిరత కొరవడినట్లే. మనసుకు, ఆత్మకు మధ్య సయోధ్య కుదరడం లేదనిపిస్తుంది.

మనం చేసే ప్రతి పనికి ఏదో కారణం ఉంటుందంటారు. కార్య – కారణ సంబంధం అది. కారణం లేకుండా కార్యం జరగదని. అంటే స్వేచ్ఛకు అవకాశం లేదని అర్థం. సంకల్పం నీలినీడ, స్వనిర్ణయం గాలిమేడ. కర్మను వదిలితే తప్ప, స్వఇచ్ఛ, స్వసంకల్పం, స్వనిర్ణయం పనికిరావు. అన్ని పనులను గతంతో, కర్మతో ముడివేస్తుంటే ఏదీ స్వతంత్రత?

## ఈ ప్రశ్నకు బదులేది?

కర్మ ముందా? కర్తవ్యం ముందా? మనం చేసే పనులకు కర్తలం మనం కామా? బాధ్యత మనది కాదా? కానప్పుడు ఫలితం మన తలకు ఎందుకు చుట్టుకోవాలి? ఈ ప్రశ్నలకు ఎవరికి వారు సమాధానం చెప్పుకోగలిగితే, కొత్త మార్గం కనిపిస్తుంది. ఒక తీరుగా ఆలోచించగలం. కొత్త మార్గాలు కనిపిస్తాయి. రోతపాతలు పగిలిపోతాయి. మన వైఫల్యాలకు మనమే బాధ్యులం అని తెలిస్తే మనల్ని మనం చక్కదిద్దుకుంటాం! మనం కాదు భగవంతుడో, కర్మలో బాధ్యత అయితే – మనం ఆనందంగా జీవించవచ్చు.

**సృష్టి ఎందుకు ఏర్పడ్డది? ప్రకృతి ఎందుకు? ప్రాణం ఎక్కడిది? జననం అంటే ఏమిటి? మరణం ఏమిటి?** అడగడం సులభం. అడిగి మహా తెలివిని ఒలకపోయవచ్చు, అది అజ్ఞానానికి పరాకాష్ట. జ్ఞానదృష్టికి అందేవి, మనకు అవసరం లేనివి, మన అజ్ఞానదీపికలు. సృష్టిని గురించి ప్రశ్నించడం మన కెందుకు? మనం మరొక సృష్టిచేయగలమా? ప్రాణం ఉత్పత్తి చేయగలమా! ప్రాణం అంటే విద్యుత్ ఉత్పత్తి చేయటమా! దేవుళ్ల గురించి మనం ఎందుకు మథన పడాలి? బొత్తిగా అవసరం లేని విషయాలు. అది జ్ఞానం అని మనం మురిసిపోవడం ఎందుకు?

అసలు విషయం : తనకు సంబంధం లేని విషయాలను మనసు భరించదు. reject చేస్తుంది. సమాధానం ఇవ్వడానికి నిరాకరిస్తుంది.

మనిషి మెదడుపై ఆధారపడినంతకాలం మెదడు మనిషిని వెధవాయిని చేస్తూనే ఉంటుంది. Soul Supreme అన్న విషయం మనసుకు తెలుసు. తెలిసే తెలియనట్లు నటించి జ్ఞాని అనుకుంటాం.

## ఎందుకు ప్రశ్న?

ఒక ప్రశ్న ప్రశ్నగా బయటకు రావడానికి దానికి కొన్ని ప్రయోజనాలు, కొంత ప్రయోగం, ఒకింత అనుభూతి, వినిమయం, అన్నీ తగుపాళ్లలో జతపడాలి. మనసు

ప్రతిఘటించిన ప్రతి అంశం మనిషికి అవసరం లేనట్లే. మనసు జవాబు యివ్వని ప్రశ్నలు. వేరే మాధ్యమాన్ని ఆశ్రయిస్తాయి. వేరే ఉపాధులు ఆశ్రయిస్తాయి. అసలు అపరిష్కృత ప్రశ్నల వల్లనే పరిణామం ముందుకు సాగుతోంది. నాగరికత కొత్త చిగుళ్లు వేస్తోంది. అంటే మానవ ప్రగతికి 'జవాబు దొరకని ప్రశ్నలు' గట్టి పునాదులు, ఆధార స్తంభాలు. ప్రశ్న ఎంత జటిలమైతే మనసు అంత మొండి కేస్తుంది. ఆలోచనలు అన్యమార్గాలు పట్టడం అన్వేషణే గదా!

## జ్ఞానభూమికలు

మనం జ్ఞానం కలగడానికి, జ్ఞానం పెరగడానికి మంచి ప్రశ్నలు వేసుకో గలగాలి, జవాబులు మనమే అన్వేషించాలి. సమాధానాలు లభిస్తాయి. మనసు పైన ఆత్మ ఉంటుంది. ఆత్మది మనిషిపైన Remote Control. ఆత్మకు అందని విషయాలు ఉండవు. ఆత్మది Supreme Power పరబ్రహ్మ అంశమే ఆత్మ.

మనం నమ్మకాల వలలో చిక్కుకుని ఉంటాం. వల తాళ్లను తెంచితేగాని బయటపడలేము. స్వేచ్ఛ లభించదు. అప్పుడు గానీ జీవించడానికి అర్థం తెలియదు, అర్థవంతంగా, సమర్థవంతంగా జీవించలేం. సృష్టి ఎలా ఏర్పడ్డది? గ్రహాలు, గోళాలు ఎందుకు? వాటి తిరుగుళ్లు ఎందుకు? అని ప్రశ్నించడం మాని, మన చాదస్తాలను ఏమిటి? ఎందుకు? అని ప్రశ్నిస్తే చాలదు మన విశ్వాసాలను ప్రశ్నించి నిగ్గు తేల్చుకోవాలి. మనల్ని మనం చక్కదిద్దుకోలేక సృష్టిని అనవసరం.

ఆధ్యాత్మికంగా ఎదుగుదల ముఖ్యం కాదు. కష్టం కాదు. అసలు కష్టం మన లోపాలను గుర్తించి, వాటిని చక్కదిద్దుకోవడం. మన లోపాలు చక్కబడితే ఆధ్యాత్మిక అభివృద్ధి బహు సులభం. కర్మల్ని వదలి బాధ్యతలు గ్రహిస్తే, ఆధ్యాత్మికంగా ఎదుగుతున్నట్లే.

బుద్ధుడు నిషేధించిన మూడు అంశాలు నిజంగా అంత నిషిద్ధాలా? పనికి మాలినవా? అప్రయోజకమా? అనవసరమా? ఆ మూటింటిలో అతి ముఖ్యమైనది కర్మ. ఒక మనిషి 'జ్ఞాని' అవునా కాదా అనడానికి అతను కర్మ వలయం నుండి బయటపడ్డాడా లేదా అన్నది ముఖ్యాంశం. బుద్ధుడు అలా బయటపడి సత్యాన్వేషి అయి జ్ఞానోదయం చెందాడు గదా! మన జీవితాలు మన చేతిలో ఉండాలంటే గతం నుండి విముక్తం కావాలి. విముక్తం కావడం అంటే స్వతంత్రించడమే.

## స్వతంత్రించడం ఎలా?

మనం జీవితాన్ని Analyse చేసుకోవాలి, అర్థం చేసుకోవాలి. బ్రతికేయడం తప్ప జీవితం గురించి ఆలోచించి, విశ్లేషించే అభ్యుదయం ఏదీ? మార్గం మాత్రం ఏది? అవసరమైతే అవకాశం కలుగుతుంది. మనం అవకాశాలను ఆకాశానికి ఎత్తడం,

గతంలోకి దిగజారడం జరుగుతోంది. జీవితాన్ని అర్థం చేసుకోవాలంటే జీవిత విలువలు, మానవ విలువలు తెలియాలి. మన విలువల్ని మనం ప్రశ్నించడం అవసరం! మనల్ని మనం వేసుకునే ప్రశ్నలు గుండెల్లో గుచ్చుకునేవి కాకూడదు. హృదయాన్ని విశాల పరచేవి అయి ఉండాలి.

**ఇంతేనా బ్రతుకు? ఎట్లా జీవిస్తే ఏం? చివరకు చచ్చేదే గదా!** అనేవారు ఎదగలేరు. విలువల్ని పెంచుకోలేరు. ఆనందంగా జీవించలేరు. మన జీవితం మన చేతుల్లోనే ఉంది. మన బ్రతుకుల్ని మనమే పండించుకోవాలి!

అసలు మానవ స్వభావం గురించి మనం ఎప్పుడైనా ప్రశ్నించుకుంటామా? మన స్వభావం గురించి ఆలోచిస్తామా? నీతి సూత్రాలు వల్లిస్తే నీతిగా బ్రతికినట్లా? పట్టుబట్టలు కట్టినంత మాత్రాన పవిత్రులమై పోతామా? మనసు శుద్ధత ఎంత? మాట నిజాయితీ ఎంత? బ్రతుకు పవిత్రత ఏపాటి? మనసులో లేని నిజాయితీ మాటల్లో వ్యక్తం కాదు. ఆలోచనల్లో లేనిది ఆచరణకు నోచుకోదు. 'సత్యం వద, ధర్మం చర' అంటే సరిపోదు ... సత్యాన్ని వచించాలి, ధర్మాన్ని ఆచరించాలి.

ఒక ప్రశ్నను పెక్కుమందిని అడగవచ్చు. రకరకాల సమాధానాలు వస్తాయి. ఆ ప్రశ్నకు అన్ని సమాధానాలు ఉన్నాయా అనిపిస్తుంది సహజంగా.

కొన్ని ప్రశ్నలు ఎందరిని అడిగినా, ఎన్నిసార్లు అడిగినా ఒకే జవాబు వస్తుంది. కొన్ని ప్రశ్నలకు ఏ ఇద్దరి సమాధానాలు కలవ్వు.

జీవితం అంటే ఏమిటి? జీవించడానికి అర్థం, ప్రయోజనం ఏమిటి? జనన మరణాలు ఎందుకు? ఎవరు చెప్పగలరు సమాధానం. మనం మానసికంగా ఎదిగితే అసలు ప్రశ్నలే కలగవు. ఒకవేళ కలిగినా మన ప్రశ్నలకు మనలోనే సమాధానాలు లభిస్తాయి. ప్రశ్నలోనే జవాబులు నిద్రపోతుంటాయి. వాటిని నిద్రలేపడమే మన పని.

ఎంతటి మేధావి అయినా సమాధానం చెప్పలేని ప్రశ్న దేవుని గురించి.

**దేవుడున్నాడా? ఎక్కడ ఉన్నాడు? ఏం చేస్తుంటాడు?**

**ఎవరికి తెలుసు?**

**అలాగే నేను ఎవరు? ఎందుకు పుట్టాను? ఎందుకు బ్రతుకుతున్నాను? ఎందుకు చస్తున్నాను? చచ్చి ఏమవుతాను?**

ఎవరూ వేలుదూర్చని ప్రశ్నలు.

కొన్ని ప్రశ్నలు మనలో జీవిస్తాయి. ఆ ప్రశ్నల్లో మనం జీవిస్తే సమాధానం లభిస్తుంది. అంటే వాటికి జీవితమే సమాధానం. జీవించడమే జవాబు. అనుభవించడమే జవాబు. అంటే అవి మనసు అడిగే ప్రశ్నలు కాదన్నమాట. తన పరిధిలో లేని ప్రశ్నలకు మనసు సమాధానం చెప్పదు. అంటే ఆలోచించ వీలులేని ప్రశ్నలను ఆత్మకు

నివేదించాలి. అవి నిజమైన స్పిరిట్యువల్ ప్రశ్నలు. అంటే హృదయానికి విన్నవించవలసినవి. హృదయం ఆత్మకు నివేదిస్తే ఆత్మ స్పందించి మన హృదయానికి స్పందన (feeling)గా జవాబు ఇస్తుంది. కొన్ని ప్రశ్నలకు వెంటనే ఆత్మ సమాధానం చెప్పదు. మనకు సరిపడే సమాధానం మనం tailoring చేసుకోవాలి గదా! ఎవరి కొలతలు వారివి.

**అసలు మనకు ప్రశ్నించడం వచ్చా? ప్రశ్నించడం నేర్చుకున్నామా?**

జవాబులు వినడం నేర్చుకున్నాం. సమాధానపడడానికి అలవాటుపడ్డాం. ప్రశ్నించడం బొత్తిగా నేర్చుకోలేదు. ఎవరూ నేర్పలేదు ఆ విద్య. ముందు మనల్ని మనమే ప్రశ్నించుకుంటే ఎన్ని సమాధానాలు లభించవు! మనకు మనమే మార్కులు వేసుకోవచ్చు. మనల్ని మనమే ఫెయిల్ చేసుకోవలసి వస్తుందని భయం. మనకు ఫెయిల్యూర్ అంటే చచ్చే భయం.

ప్రశ్నించడానికి చాలా Home - Work చేయాలి. చాలా చాలా Preparation అవసరం. Homework సక్రమంగా చేసినవారు ప్రశ్నించరు. వారికి శంకలుండవు. కుశ్శంకలుండవు. చక్కగా Prepare అయ్యే విద్యార్థి, Homework చేసే విద్యార్థి ఫెయిల్ అయ్యే ప్రశ్నే ఉండదు. చాలామంది సమాధానం కోసం ప్రశ్నలు అడగరు. అందరికీ అన్ని సమాధానాలు తెలుసు. పుస్తకాలు చదివినా, పత్రికలు చదివినా, ఉపన్యాసాలు విన్నా, టీవిల్లో రేడియోలో వచ్చే జ్ఞానగుళికలు మింగినా చాలు. కడుపు నిండుతుంది. ఎవరినీ ప్రశ్నించ నవసరం ఉండదు.

నేను ఎవరినీ ప్రశ్నించను! నా ప్రశ్నలు సజీవాలు. నా ప్రశ్నలు చైతన్యదీప్తులు. నా ప్రశ్నలకు నా ఆత్మ కానీ అంతరాత్మ జవాబు యిస్తుంది. నేనే ఒక అగ్నిగోళం. ప్రశ్నల్ని సమిధల్లా వేస్తుంటాను మంటలు వస్తాయి. ఆ మంటల్లో జవాబులు కనిపిస్తుంటాయి.

నేనే పెద్ద ప్రశ్న. చివరకు మిగిలేది నేను కాదు ... నా ప్రశ్న.

నేను భౌతికంగా, మానసికంగా, ఆత్మపరంగా ఎదగడం ముఖ్యం ఎదగడం అంటే Perfect. కావడం. అలా కావడమే నా ప్రశ్నకు జవాబు. నా చదువు, సంస్కారం, యోగం నేను నిలబడే ముక్కాలిపీట కావచ్చు.

ఒక్క ప్రశ్నకు జవాబు దొరికినా మన అజ్ఞానం తొలగినట్లే.




వేయి పున్నముల కథ 13

జ్ఞాని కావడం సులభం 18

జ్ఞానానికి అవరోధం మనసు 22

నేను జ్ఞానిని కాను! 26

గురు శరణం 30

కర్పూర నీరాజనం 35

ఏడీ? ఎక్కడ గురువు? 40

ఆత్మ విచారణ 45

# వేయి పున్నముల కథ

**"చిరంజీవ! వెయ్యేళ్లు వర్ధిల్లు నాయనా!"**

అని చిన్నప్పుడు పెద్దవాళ్లు దీవిస్తుంటారు!

వెయ్యేళ్లు! ఏం లెక్క?

నాకు అర్థం కాలేదు! మీకూ అర్థం కాదు.

★ ★ ★

చాన్నాళ్ల క్రితం మన యోగంలో ఒక పెద్దాయన్ని కలిసినపుడు అడిగాను. "అనారోగ్యంతో ఇంకా ఎంతకాలం జీవిస్తారు స్వామి!" అని

ఆయనగారు నవ్వి – "సహస్రమాస జీవి అయితే, ఏదో అమృతోత్సవం చేస్తారుట కదా. ఆ ఒక్క కోరిక ఉంది. అది తీరనీ" అన్నాడు.

నిజంగానే ఆయన 83 సంవత్సరాలు దాటాక గానీ దుకాణం కట్టేయ లేదు. వెయ్యేళ్లు అన్న ఆశీస్సులోని ఒక ఏడాది, నెలగా ఎందుకు కుంచించుకు పోయింది? అది నా తర్కం ... అది నా జిజ్ఞాస.

మనిషి భౌతిక శరీరంతో వెయ్యి నెలలు జీవిస్తే, తర్వాత వేయి సంవత్సరాలు సూక్ష్మశరీరంతో జీవిస్తాడు. మహాత్ములైన వారి ఆత్మలు వారి ప్రతిభలు మనకు వెయ్యేళ్లు అందుబాటులో ఉంటాయి. అంటే మహాత్ములు వెయ్యి సంవత్సరాలు మనకి సపోర్టుగా ఉంటారన్నమాట. వేయి నెలల జీవితకాలంలో యోగపూర్ణులైన వారి విషయం అది. ఇది నా పరిశోధన. నాకు తెలిసినంతవరకు ఈ యోగంలో చాలామంది సీనియర్ సాధక మిత్రులు 84 సంవత్సరాలు జీవించిన వారే. అంటే పూర్ణ పురుషులే కాదు – పూర్ణయోగులైనవారు.

మనిషి ఎంతకాలం బ్రతికాడన్నది ముఖ్యం కాదు! ఎంతలా జీవించాడన్నది,

పోయిన తర్వాత ఎంత కాలం Immortalగా ఉంటాడన్నది ముఖ్యం. Physical Immortality అంటే నాకు అర్థమైంది – అది.

మనిషి ఆయుర్దాయం బ్రతికిన సంవత్సరాలు బట్టి కాదు. సాధించిన విజయాలు, ప్రపంచంలో మిగిల్చిపోయే గుర్తులు, సాధించిన విలువలు.

వలువలు మార్చినంత సులభం కాదు విలువలు మార్చడం.

జీవితంలో అందరికీ అన్నీ వెలుగులే ఉండవు. చీకటికోన లుంటాయి. కారుచీకట్లో కాంతి రేఖల్ని వెతుక్కోవడంలో జీవిత సాఫల్యత ఉంది.

చీకటి వెలుగుల సయ్యాట జీవితం అంటే. నావంటి వాడు కారు చీకటిలో నిర్భయంగా నడుస్తూ, ధైర్యంగా వెలుగు నక్షత్రాన్ని పట్టి స్వంతం చేసుకుంటాడు.

★ ★ ★

చిత్రం ఏమిటంటే నేను పుట్టినప్పుడు ఏడవ లేదట. పుట్టిన కొత్తలో నాకు పేరు లేదు కనుక, నేను 'నేను' కాదు. 'నేను' కాని నేను ఎందుకు ఏడవాలి? అందుకే ఏడవలేదు. లోకాన్నిచూచి ఇంత అసహ్యంగా ఉందేమని నవ్వాను. నా నవ్వు చూచి లోకం ఏడ్చింది. నేను ఏడవనందుకు నన్ను కన్న తల్లి ఏడ్చింది. చుట్టూ ఉన్నవారు దిగులు పడ్డారు. అందరూ కలిసి బలవంతంగా నన్ను ఏడిపించడానికి ప్రయత్నించారుట. అయినా **'నేను' కాని నేను** ఏడిస్తేగా? నేను పుట్టినప్పుడు లోకం ఏడ్చింది. లోకం నవ్వినప్పుడు నేను ఏడ్చాను. ఈ లోకంతో నాకు పనేముంది అనుకున్నపుడు లోకం నా వెంట పడ్డది. లోకం కోసం ఇప్పుడు నేను ఏడవక తప్పడం లేదు. 84 సంవత్సరాలుగా ఏడుస్తూనే ఉన్నాను – నా కోసం కాదు లోకం కోసం.

జీవితంలో మనం మరచిపోలేని విషయాలు, సంఘటనలు కొన్నే ఉంటాయి. కొన్ని వేల విషయాలు అవసరంలేక మరచిపోతుంటాం. ఎప్పటికైనా పనికొచ్చే విషయాలు మాత్రమే జ్ఞానపేటికలో భద్రంగా ఉంటాయి. అలాంటి వాటిలో స్వామి రంగనాథానందతో పరిచయం ఒకటి. హైదరాబాదు వచ్చిన కొత్తలో శ్రీరామకృష్ణమఠం ఏర్పడ్డది. అప్పుడు మఠం అధ్యక్షులు శ్రీ రంగనాథానంద. వృత్తిలో భాగంగా వారిని ఇంటర్వ్యూ చేయవలసి వచ్చింది. ప్రవృత్తిరీత్యా నాకు కాస్త యోగం పిచ్చి.

స్వామి రంగనాథానందతో సంభాషణలో చాలా విషయాలు తెలిశాయి. చికాగోలో స్వామి వివేకానందను ప్రపంచం గుర్తించినట్లు నాకు వింత అనుభూతి

కలిగింది. Swamy Vivekananda "Inspired Talks" ప్రభావం ఆయన పైన ఉంది. జిడ్డు కృష్ణమూర్తి లాగా ఇంగ్లీషులో అనర్గళంగా ప్రసంగిస్తారు. అప్పట్లో నాపైన J.K, చిన్మయానందల ప్రభావం ఉండేది.

నా మొదటి ప్రశ్నతోనే రంగనాథానంద నా గుండెలోకి తొంగి చూచారు.

**'నేనంటే ఏమిటి స్వామీజీ'** అని అడిగాను.

**ఎవరు?** అని కాకుండా **ఏమిటి?** అని ప్రశ్నించడం వారిని కాస్త కలవర పరచింది. నాలుగు రోజుల పాటు మా మధ్య తాత్విక చర్చ సాగింది.

"మీ ప్రశ్నకు సమాధానం నా వద్ద లేదు. అది సమాధానం చెప్పదగ్గ ప్రశ్న కాదు. ఆ రోజుల్లో మాస్టర్ రామకృష్ణను ఈ ప్రశ్న ఎవరూ అడగలేదు. మీరు అప్పుడు గురుదేవుల శిష్యవర్గంలోని వారు కాదు కదా?" అని ఎదురు ప్రశ్నించారు.

వారి ప్రశ్నకు నా వద్ద సమాధానం లేదు. నా కంత జ్ఞాపకశక్తి లేదు. ధారణ లేదు. నవ్వి ఊరుకున్నాను. ఆ నవ్వే మా మధ్య మెరిసిన జ్ఞానరేఖ.

83 సంవత్సరాల జీవన రథయాత్రలో ఎన్నో మలుపులు, ఎన్నెన్నో కుదుపులు, ఊహకందని పరిణామాలు, అనూహ్యమైన ఆటుపోటులు.

ఇంతకూ నేను మారానా? మార గలిగానా? చెప్పలేను.

వేయి సంవత్సరాలు గడిచినా 'నేను' మారను. నేను నేనే. మరో వేయి సంవత్సరాలు తర్వాత కూడ నేను మారను. అది నా అవగాహన. మారేవి జన్మలు – నేను కాదు. జన్మలు నావి కావు. జన్మలు నాకు అంటవు. జన్మల పాపపుణ్యాలు నావి కావు. అందుకే నేనంటే ఏమిటి? అన్న ప్రశ్న మారనితనం నేను. మారని తత్వం నేను.

నేను ఎవరు? అని ప్రశ్నించుకోను. Who I am? నేనంటే ఏమిటి? నన్ను నేను గుర్తించడం అన్నది లేదా? జరగదా? నా గురించి నేను తెలుసుకో వలసింది లేదా? నా గురించిన ఆలోచన కలగడమే జ్ఞానమా? ఆత్మ దర్శనానికి నిదర్శనం ఉండదా? ఇంతేనా జ్ఞానోదయం. అంటే! అదేనా జ్ఞానం?

బుద్ధునికి జ్ఞానం కలిగింది అంటారు. తన గురించి తెలిసిందా? తెలివిడి కలిగిందా? ఏం తెలుసుకున్నాడు బుద్ధుడు? ఎట్లా తెలుసుకున్నాడు? జవాబు లేని ప్రశ్నలు అవి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Athma+Deepalu**

* * *